[illegible]

S/no 310

13269

శ్రీరస్తు.

శ్రీ విశ్వకర్మశతకము.

శ్రీమద్విశ్వకర్మపదాంభోరుహసేవాధురీణుండును

కవిత్వరచనావిచక్షణుండును

విశ్వకర్మకులోద్భవుండును

సుపర్ణసగోత్రోజ్వలుండును

సున్నము బసవాచార్యాభిధాన విద్వచ్ఛిరోమణి

పౌత్రుండును

గంగయార్యగర్భపయఃపారావారరాకాసుధా

కరుండునైన

కన్నయసమాహ్వయునిచేనవీనంబుగ రచియింపంబడి

కాకినాడ,

జి. వెంకన్న బ్రదర్సువారి

మనోరంజనీ ముద్రాక్షరశాలయందు ముద్రించి

ప్రచురింపబడియె.

దీనివెల ౧ అణా

శ్రీ ర స్తు.

వి శ్వ క ర్మ శ త క ము

కం ద ప ద్య ము లు.

శ్రీకరమునీంద్రభక్తావా। శీకర దివిజేంద్రముఖ్య సేవితఘనలక్ష్మీకర శరదభ్రశ్లో। కాకరనను నేలు విశ్వకర్మ మహాత్మా ॥ ౧ ॥ వనజాతపత్రినేత్రా। వనజాసనముఖ్య దివిజవర్గచరిత్రా। సనకాదివనజమిత్రా। ఘనభాసురగాత్ర విశ్వకర్మ మహాత్మా ॥ ౨ ॥ జలజాసననుతనామా। బలవచ్ఛాత్రవసమూహవర్గ విరామా, కలుషాంభోరుహసోమా। ఖలవిజయోద్దామ విశ్వకర్మమహాత్మా ॥ 3 ॥ దళితాసజ్జనలోకా। బలభిన్ముఖదివిజ దుఃఖవార్ధినౌకా। విలసన్నుతహృదయాకా కలితాంచచ్ఛ్లోక విశ్వకర్మమహాత్మా ॥౪॥ తతలత్రికాసమబాహా। శతకోట్యర్క ప్రభాప్రసర్పద్దేహా। భృతసన్మార్గసమూహా। గతసుగుణవ్యూహా

[illegible]

విశ్వకర్మ మహాత్మా ॥ ౫ ॥ వివిధద్విడాద్ధరణా ।
భవసంజాతోగ్రపాపపంకోద్ధరణా । శివహృత్పుట
సంచరణా । కవిలోకాదరణ విశ్వకర్మమహాత్మా ॥
౬. లాలితగుణజాలజగ । త్పాలసరోజాసనాదివ
ర్ణితవిలసచ్ఛీలనిశాచరపరిష । త్కాల నన్నుంగా
వు విశ్వకర్మమహాత్మా ॥ ౭॥ భీమారిపుసంక్షయ
దో । ర్ధామానతభక్తలోక రంజనసుగుణ । స్థా
మాబుధ బృందావన । కామాననుబ్రోవు విశ్వ
కర్మమహాత్మా ॥ ౮ ॥ నేతావిధుతాహితమ । జ్ఞా
తాదివిజేంద్రముఖ్య సన్నుతసుగుణో । పేతాఖిల
పరిపన్ని । ర్ఘాతాననునేలు విశ్వకర్మమహాత్మా
॥ ౯॥ వీరారిపురాడ్విజయో । దారావినమజ్జనా
ళ్యుదంచద్భృత్సం । చారా ఘనసత్వగుణా । కా
రా రక్షించు విశ్వకర్మ మహాత్మా ॥ ౧౦ ॥ ర
మ్యానానాతులం గై । కామ్యామయపవర్గసుఖముగో
రితనికనా । కిమ్మాసౌఖ్యప్రదుడవు । గమ్మాకృప
తోడ విశ్వకర్మమహాత్మా ॥౧౧॥ వినుమానాము
నవినిగై । కొనుమానతభక్తవరులగూర్మినిబ్రో
వం । జనుమారక్షించుటకై । గనుమానావెవు

విశ్వకర్మమహాత్మా ॥౧౨॥ ఫలదానన్నైలగరా
। వలదాక్షక్షేత్రసన్యావార్షకవిలస । జలదానన్న
ప్రోవక । గలదానీక్రీడ విశ్వకర్మమహాత్మా
॥ ౧౩ ॥ కామితవితరణభూమా భూమహితనతప్రి
జార్తిపుంజవిరామా । రామముఖావనకామా ।
కామనగుణధామ విశ్వకర్మమహాత్మా ॥ ౧౪ ॥
అవితామితసద్వ్రతా ।దివిజప్రజవర్ణనీయ దివ్య
చరిత్రా । నవభానుకోటిశోభా । కవిభాషితభావ
విశ్వకర్మ మహాత్మా॥౧౫॥ ఖరసంహారార్చితభీక
రదానవకాల కాలకాలప్రముఖా । మురపద్మపద్మ
బాంధవ । కరుణాదృతధన్య విశ్వకర్మమహాత్మా॥
౧౬॥ వరదుడవటుకరుడవుసీ । శ్వగుడవు శాంతుడ
వు భక్తవత్సలుడవుసా । దరుడవు పటుడవు సుగు
ణా । కరుడవునీవేను విశ్వకర్మమహాత్మా ॥ ౧౭॥
స్థూలుడవు సూక్ష్ముడవుబుధ । పాలుడవుసత ద్వి
షద్విఫాలుడవులస ।చ్ఛీలుడవుదుష్టపరిష । త్రాక
లుడవుగదయ్యా విశ్వకర్మమహాత్మా ॥౧౮॥ సిద్ధం
ద్రప్రతిభాంచిచ్ఛన్న ప్రథమాన పంకజాసనభన
ము । ఖ్యాప్తోకదివిజవరలోకస్తుత్యశ్లోక విశ్వకర్మ

మహాత్మా ॥ ౧౯ ॥ కవితాధారనాసంగిన । నవము
న్మధయూపనిన్ను నానాగతులం । గవినై గొల్చి
చునిచ్చితి । గవితాకన్యకను విశ్వకర్మమహాత్మా ॥
౨౦ ॥ కవితాసారజ్ఞులు ను । త్కవితవర్ణించున
ట్లుగా జేయుమనీ । స్తవము జ్జేయుచునుండెన । గ
వినై భువిలోన విశ్వకర్మమహాత్మా ॥ ౨౧ ॥ నేరము
లుండిన కవితా । సార విధిజ్ఞులు మదీయసత్కా
వ్యమునిం । పారగ సవరణ జేయుట । కైరహి
నెంచెదనువిశ్వకర్మమహాత్మా ॥ ౨౨ ॥ అందముల
గు నీపదములు । పొందుగ నేబూజజేయబూనితిని
లలో । సుందరతరమైయుండెడు । కందలతాంత
ములవిశ్వకర్మ మహాత్మా ॥ ౨౩ ॥ వదలను నీచింత
నల । న్వదలను భవదీయపాదపంకేజములన్ । వ
దలనుబ్రోవకయున్నం । గదలనునిశ్చయము వి
శ్వకర్మమహాత్మా ॥ ౨౪ ॥ సతతంబునీదునామా
। మృతపానధురీణ విబుధబృందపదబ్జో । ద్గతిమే
ధ్యత్యోదమున । ద్గతికై దాల్చెదను విశ్వకర్మమహా
త్మా ॥ ౨౫ ॥ నీనామమునుడువక నే । నీనామముపఠ
న జేయ నేరకమదిరా । పానము జేసెడి జనుక్రియ

। గానకదరిగితిని విశ్వకర్మ మహాత్మా॥ ౨౬ ॥విడ
నాడక పర వాంఛలు।నడలింపుమనీదు పాదజలజం
బులపై ।సుభక్తి గలుగ జేయుము । గడచెద భవ
లధివిశ్వకర్మ మహాత్మా॥ ౨౭ ॥పుట్టి భవకూలమం
దున బట్టితి భవదీయ పాదపంకేరుహముల్ । ర
ట్టునుమీరాకున్నను । పుట్టిగననుబ్రోవ విశ్వక
ర్మమహాత్మా ॥ ౨౮॥ ననురక్షింపదలంచిన । ఘ
నులెవ్వరు నీవుగాకకరుణావార్ధీ। మనమునని న్నె
గడకడు । ఘనముగనమ్మితిని విశ్వకర్మమహాత్మా
॥ ౨౯ ॥ చిరకాలాశ్రితుడనునీ । చరణాంభోజద్వ
యంబునతతము మదిలో । ధరియింపగలుగు భాగ్య
ము । గరుణామతినీవె విశ్వకర్మమహాత్మా ॥ ౩౦ ॥
భవదిత రాసక్తులదు । ష్కృవులన్ దలపకె ద
నిన్ను స్మరియించెదున । త్కృవులం భూషించు
చునీ । కవినై యుండెదను విశ్వకర్మమహాత్మా
॥౩౧॥ నినుమదిలో జింతించుచు । ననయముభవదీ
యసత్పదాబ్జద్వయసం । జనితపరాగముదాల్చెద।
ఘనధన్యుని జేయు విశ్వకర్మమహాత్మా॥౩౨॥ వర్ణి
తమనినీనామము । బూర్ణముగా స్మరణజేయుబూ

నితి రతినా। కర్ణింపుముభవదుద్య। త్కీర్తిద్వయ
మునను విశ్వకర్మమహాత్మా ॥౩౩॥ కంరత్నో భము
గావై। కుంతాద్భుతభక్త నేతకుజనద్విపరా। ట్కం
ఠీరవ యనిమదిను। త్కంఠ స్మరియింతువిశ్వకర్మ
మహాత్మా ॥౩౪॥ అంచితమగునీకృపచే। దంచెద
యమకింకరాళిదర్పంబులు దూ। లించెదవైరులనె
ల్లం। గాంచెదసౌఖ్యములు విశ్వకర్మ మహాత్మా
॥౩౫॥ నీవేపరమాత్ముడవని। నీవేరక్షకుడవనుచు
నెరనమ్మిమదిన్। భావించుచుబూజంుకడు। గా
వించుచునుంటి విశ్వకర్మమహాత్మా ॥౩౬॥ తార
కనామడవనినా। భారముభరియింతువంచు భా
వములోనం। గోరుచునుంటినిభవదా। కారము
జూడంగ విశ్వకర్మమహాత్మా ॥౩౭॥ వంతతమునీ
దుకృపచే। జెంతకుజేరంగదీసి జేయుకృతార్థన్।
బంతము చెల్లెనటంచును। గంతులువై చెదనువిశ్వ
కర్మమహాత్మా ॥౩౮॥ సాధింపనశక్యంబుల। సాధిం
పగజాలు నీదుసద్దయనాకుం। బోధింపుమునీచర్య
ల। గాధమతిం జేసి విశ్వకర్మమహాత్మా ॥౩౯॥
నినుపూజించనిమనుజుం। డనిశంబల్పుండుగాక న

ధికుండౌనా । యని పల్కెడి వేదంబుల
నమ్మితిని విశ్వకర్మమహాత్మా ॥౭౦॥ గూఢగ్రంథ
ములెల్లం। బొ్రఢిన్ శోధించిమాచి పరమాత్మనిను
న్ । రూఢంబుగాగనమ్మితి । గాఢంబగుభక్తిమిని
విశ్వకర్మమహాత్మా ॥౭౧॥ తనువస్థిరమని నీపద ।
వనజము లే నమ్మినాడ వసుమతిలోనం । బనిబూ
నినాకునొనగుము । కనదపవర్గంబు విశ్వకర్మ మ
హాత్మా ॥౭౨॥ వరదుడవని నినునమ్మితి। పరమా
త్ముడవనుచునిన్ను భావించితిను । స్థిర సౌఖ్యాన్వి
తుజేయుము । కరుణామృతదృష్టి విశ్వకర్మమహా
త్మా ॥౭౩॥ దరిజేరితిధైర్యముచే । దరిజేర్చెదవం
చునింక దయాతళుకొత్తం । గరుణింపుముబుధజన
ముల్ । కరమరుదుగ మెచ్చ విశ్వకర్మమహాత్మా
॥౭౪॥ చక్కగవినుమికనీవే దిక్కనిడెందమునదో
షాదివిజాదులలో । చిక్కులుపెట్టకనన్నున్। గ్ర
క్కునదయనేలు విశ్వకర్మమహాత్మా ॥౭౫॥ గ్రం
థంబులశోధించితి। గ్రంథాంతర్విదితతాపకాంక్షృ
లుమర్ద్ర । గ్రంథిన్ సంధించితిభవ । కంధిన్ దరిజే
ర్చవిశ్వకర్మమహాత్మా ॥ ౭౬ ॥ కామాదివ్యసనం

బుల। వేమారుందిరిగితిరిగి వేసరితినికన్ ।సామా
న్యంబుగజూడక । కామితములనిమ్ము। విశ్వకర్మ
మహాత్మా ॥౪౭॥ నమ్మితినీవేగతియని। నమ్మితి
మదిలోననిన్ను నానాగతుల। న్నమ్మితి గోర్కు
లొసంగుము। కమ్మనికృపతోడ విశ్వకర్మమహా
త్మా॥ ౪౮ ॥ నినుమదిలోజింతించెద ననయంబు
నుపాపచింత లణగించిననున్। ఘనునింజేయగనొ
సగుము। కనదపవర్గంబు విశ్వకర్మమహాత్మా॥౪౯
॥ పంచాస్యనన్ను నేలగ। నంచితభక్తిన్ స్మరింతు
ననిశముధరలో। వంచనభావమొనర్పక। గాంచు
ముశుభదృష్టి విశ్వకర్మమహాత్మా ॥ ౫౦ ॥ సేవకు
డనగుచునీదగు। భావముగనితిరిగితిరిగి పలుమా
రుమదిన్ । భావనజేయుచునుంటిని.। గావుముధ
రలోన విశ్వకర్మమహాత్మా ॥౫౧॥ మాటలునేర్చి
నదిమొదలుసూటిగజేసితినినీమ సురుచిరసూనృత
నుతులన్। బూటకముజేయకనిరా, ఘూటంబుగ
బ్రోవువిశ్వకర్మమహాత్మా॥౫౨॥ నీదయననన్యమ
తిచే। మోదముదళుకొత్తనిన్నుబూజింతునిలన్।
వాదముజేయుక మోక్షము। గాదనకనొసంగు వి

శ్వకర్మమహాత్మా ॥౧౩॥ బుట్టితినిలలోనినను మది
గట్టితి జేపట్టుమింకఘట్టిగఖలులం, గొట్టుమునిను
గొల్చుటకై । గట్టెదకంకణమువిశ్వకర్మమహాత్మా
॥౧౪॥ మసలితినీధ్యానముచే । వసియించితినిన్ను
సమ్మి వసుమతిమీాదన్ । బసిబాలుడశరణంటిని,
గసరక్షుమానన్ను విశ్వకర్మమహాత్మా ॥౧౫॥ పె
నిచితివనినత వరులను, మనిచితివనివిబుధముఖ్య
మాన్యులనెల్లన్ । వినినతులంగావించితి, గసుమా
న్నావైపు విశ్వకర్మమహాత్మా ॥౧౬॥ యేదయనీద
యనాపై, మోదలసద్భక్తి చేత బూజించుచునీ ।
పాదములేగదనమ్మితి, గాదనియితరులను విశ్వ
కర్మమహాత్మా ॥౧౭॥ నినుగొలచువారిబ్రోచెదు,
నినుగొల్వనిజనులనెల్లనిరసించెదవో యనుమాన
మేలనమ్మితి । ఘనముగమదిలోనవిశ్వకర్మమహా
త్మ ॥౧౮॥ సురలుం గిన్నరులున్మని, వరులుం
గంధర్వసిద్ధవర్గములెల్లన్ । గురిచే బ్రణుతింపుదు
నీ కరుణన్ ఘనులైరి విశ్వకర్మమహాత్మా॥౧౯॥
అనిశమునినుధ్యానించెదు । జనములుపరలోకసౌ
ఖ్య సంపద్యుతులై । మనుమయముఖ్యులసేవన్।

ఘనులై రిద్ధరను విశ్వకర్మమహాత్మా ॥ ౯౦॥ ప్రీతి
భాంచద్బుధవర్య । ప్రీతతుల్ భవదీయ పాదపంకే
రుహాస । న్నుతులంగావించుచున । ద్గతి గాంచిరి
గాదె విశ్వకర్మమహాత్మా ॥ ౯౧॥ తనయులుదల్లు
లు దండ్రులు । వెనుకొని రారని యెఱింగి వినతు
లువినుతుల్ । మనమునఘనతను జేయుచు । ఘను
లై నిను గనిరి విశ్వకర్మమహాత్మా ॥ ౯౨॥ అను
దినమును నినుమనమున । ఘనముగ వినుతించు
వనజ గర్భసురేంద్రా । ద్యనిమిషుల భాతినీవిన
తులు । ఘనులౌటబ్బురమె విశ్వకర్మమహాత్మా ॥
౯౩ ॥ మనుమయశిల్పిసరోజా । సనసనక సనంద
నాదిసర్వజ్ఞులుని । న్ననిశముధ్యానించుటచే । ఘ
నులై రంజిలిరి విశ్వకర్మమహాత్మా ॥౯౪॥ నీపాదచిం
త జేయక । పాపాబ్ధిని మగ్నులగుచు భయసంయుతు
లై వాపోవుచుందురహహా । కాపురుషులుమిగుల
విశ్వకర్మమహాత్మా ॥౯౫॥ నీనామాక్షరముల్వీన
తానీకము పఠనజేసి యపవర్గమొుగిం । గానంగజ
నిరిమూఢులు । గానంగాగలరె విశ్వకర్మ మహా
త్మా ॥౯౬॥ సతతమునిను ధ్యానింపక । నెతలం.

బడిపొరలనేల వెఱ్ఱితనమునన్ । హితులైనినుగొ
లచిన స। ద్గతినొసగ వెభువిని విశ్వకర్మమహాత్మా
॥౧౭॥ అతిదుష్కృతయుతులుభవ । ద్గతిగానగలే
క నిలనుగడు స్రుక్కియుహ । మ్మతిమానకననిశ
ముదు । గ్గతిపాలైరహాహ విశ్వకర్మమహాత్మా ॥
౧౮॥ అతిభీకృత్ప్రియమరు । ద్ధతిచేవిచ్ఛిన్నమ
గు మహాభ్రముకరణిన్ । హతముంజేయుదువ
ఢదు । గ్గతియుతపతితులను విశ్వకర్మమహాత్మా
॥౧౯॥ ఆర్తింబడిపోనేలా । వర్తించిన నీదుపాద
పద్మస్తుతులం । బూర్తిగసంరక్షింపవె కర్తవ్యావి
చారవిశ్వకర్మమహాత్మా ॥౨౦॥ సారతరభక్తియు
తమగు కూరిమిచే నిన్నుకింతగొలచినమాత్రం।
పారములేనిసుఖంబుల్ । గారవమునసీవె విశ్వక
ర్మమహాత్మా ॥ ౨౧॥ పాతకులైనసత్కం । జాతం
బుల బూజజేయజాలనికడుచ । జ్ఞాతులుయమకింకర
సం । ఘాతహతుల్కారెలగుదురు విశ్వకర్మమహా
త్మా ॥ ౨౨ ॥ సర్వమయుండవునీవని । సర్వసమ
ద్భ్రుందమెల్లసంస్తుతిజేయ । న్నిర్వాణపదమొసం
గవె । ఖర్వస్తుతనామ విశ్వకర్మమహాత్మా ॥23॥

నినుదలచనిమనుజాడుతా, జననము నొందగనేల
సతతమునిలలో । జననమునొందవె మృగమాల ।
గనియోచింపంగ విశ్వకర్మమహాత్మా ॥ ౭౪ ॥ ఫణి
పతిశతధృతిముఖ్యులు । నణుమాత్రంబైన మా
నసాంతరవీథిన్ । గణుతింపగలరెనీగుణ । గణనా
ఖ్యావిలోన విశ్వకర్మమహాత్మా ॥ ౭౫ ॥ అతిమ
హత్కృతయుతకితవ । పతితతిం గేడించి సృజించి
నరులనెల్లన్ । సతతంబుగరుణచేస । ద్గతినొందిం
చితివి విశ్వకర్మమహాత్మా ॥ ౭౬ ॥ పట్టనలెనీపా
దము । పెట్టవలెన్ భిక్షువర్థిబృందమ్ములకున్ , దిట్ట
నలెఖిలులనినుమది । గట్టవలెవొ్ప్రినవిశ్వకర్మమహా
త్మా ॥ ౭౭ ॥ యుద్ధరలోత్వద్విధితచయ । ముద్ధసనము
జేయుదుష్టపుంజమునెల్లన్ । సిద్ధముగద్రుంచిశిష్టు
ల । బుద్దిన్ బోచితివి విశ్వకర్మమహాత్మా ॥ ౭౮ ॥
పంచాననహతి చేబడి । పంచత్వము నొందుగజము
భాతినిఖిలులన్ । వంచించిమించిద్రుంచుచు । గాచి
తివియశంబు విశ్వకర్మమహాత్మా ॥ ౭౯ ॥ అలవై
వాహికవిధులను । నలుపని స్త్రీపురుషమిథునసం
చయములకున్ । గలిగెడివారలె పాపులు । కలకాల

ముభువిని విశ్వకర్మమహాత్మా ॥౮౦॥ వరునిన్విశిష్ట
నాహుచుపర।పురుషులతో గవయుసతికిబుట్టినువా
రి। ధరలోఖలులై యుండుట।కరమాశ్చర్యంబె వి
శ్వకర్మమహాత్మా ॥౮౧॥ పరమార్థజ్ఞానజ్ఞులు। పర
తత్వ విచారవిదులుపరమజ్ఞానుల్। పరుడవగు ని
న్నుగొలచిరి।కరమున్ భువిలోన విశ్వకర్మ మహా
త్మా॥౮౨॥ పలుమరు నీపధ్యానము।మలహారము
గు ననుచుడాని మహనీయరతిన్ నలుపుచుముని
బృందమునిక గలసిరి తేవేగ విశ్వకర్మమహాత్మా
॥౮౩॥ జ్యేష్ఠులులోకత్రయముం। గులపర్వత దిగ్గ
జేంద్రి కుండలి రాడ్వ।జ్జలరుహబాంధవముఖులన్।
గలుగం జేసితివి విశ్వకర్మమహాత్మా ॥౮౪॥ పంచ
బ్రహ్మలనాగమ। పంచకమునుపంచభూత పంచేం
ద్రియములల్।పంచాననగల్పించుచు। గాంచితివియ
శంబు విశ్వకర్మ మహాత్మా ॥౮౫॥ దేవేంద్రిము
ఖులైకైనను। భావింపగనలవిగాని బ్రహ్మవునీవై।
గావించితివిజగములు।గావంగదలంచి విశ్వకర్మమ
హాత్మా॥౮౬॥భవదీయ కులమునందుక। భవవిష్ణు
బ్రహ్మాదివిబుధవర్గములెల్లక।నువిధిక జనియించిరిస।

త. విలోకసుత్య విశ్వకర్మమహాత్మా ॥ ౮౭ ॥ నీ
రూపమె జగమంతయు। నీరూపమె యఖిలసన్మునీ
శ్వరులెల్ల। నీరూపమె దివిజావళి। కారుణ్యపయో
ధివిశ్వకర్మమహాత్మా ॥ ౮౮ ॥ పురజిత్కైటభజిన్ముఖు।
వరులెల్లం దావకీన పద్యానజయుగం। బురహిన్ ధ్యా
నించుటచే। గరిమన్ గాంచిరట విశ్వకర్మమహాత్మా
॥ ౮౯ ॥ నీవే లోకత్రయము। నీవే గంధర్వసాధ్య
నిర్జరవరులు। నీవే హరిహరముఖులన్। గావించితి
వంద్రు విశ్వకర్మ మహాత్మా ॥ ౯౦ ॥ తనువతిచం
చలమనిన। జ్జనములు మదినమ్మి సారెసారెకునీప।
ద్వనజనుతుల్గావించుచు। ఘనతనుగాంచిరిల విశ్వక
ర్మమహాత్మా ॥ ౯౧ ॥ విస్మయమునొందునట్లుగ। న
స్మదరివర్గము నెల్ల ననిశము భువిలో। భస్మంబుజే
యు కర్మల। ఘస్మరచాద్రిత విశ్వకర్మమహాత్మా ॥
౯౨ ॥ అపచారముజేసినగడు। నుపచారముగా గ
ణింపుముర్వీస్థలిలో। నెపమెంచక మపరాధిని।
రాణుతచర్య విశ్వకర్మమహాత్మా ॥ ౯౩
మయూఖపరిజనం। పర్కము చేపట్టి
గతిన్। తర్కింప మద్దృదబ్జము

విశ్వకర్మమహాత్మా ॥౯౪॥ చేయుముసీదానునిగా। జేయుము కామాదినైర్య జేయునిగాన। న్నేయుము సాఖ్యాన్విశముగా। గాయజనుత దేహవిశ్వకర్మమహాత్మా॥ ౯౫ ॥దండము నతజనలోలా। దండము బలవద్విపక్షదర్ప విఖాలా। దండముబుధజనపాలా। ఖండితఖలజాల విశ్వకర్మమహాత్మా ॥ ౯౬ ॥వందనము భక్తవరదా। వందనముశుభాంతరంగ వందితచరణా।వందనములోకనాయక। కందర్పునురూప విశ్వకర్మమహాత్మా ॥ ౯౭ ॥ శరణునతాంబుజమిత్రా। శరణువిరించ్యాదిదివిజసన్నుతిపాత్రా। శరణునోభవగాత్రా। కరజితశతపత్రా విశ్వకర్మమహాత్మా ॥౯౮॥ అనిశమ్మునీశతకముగడు।పనిగొని పఠియించు భక్తవర్గంబులకున్।ఘనుడవగు నీవొసంగుముక।నదపవర్గంబువిశ్వకర్మమహాత్మా॥౯౯॥

కన్నప్ప కన్నదయాఖ్యుడ। జెన్నలరగ శతకమొక క్షితినీకై।మన్నించికొనుము నాపై। కన్నడ విశ్వకర్మ మహాత్మా॥ ౧౦౦ ॥